# విపక్షాల విష రాజకీయాలు.. బీఆర్ఎస్ గెలుపును ఆపలేవు



బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

- విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- కాంగ్రెస్, బీజేపీల నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరిక

సూర్యాపేట టౌన్, నవంబర్ 1 : విషబుద్ధితో రాక్షస రాజకీయాలకు పాల్పడుతున్న విపక్ష పార్టీలు బీఆర్ఎస్ గెలుపును ఆపలేవని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. తొమ్మిదిన్నరేండ్లుగా ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్న అభివృద్ధి పాలనలో చిచ్చులు పెట్టే కుట్రలకు విపక్షాలు దిగజారుతున్నాయని, అలాంటి అరాచక శక్తులను పేట నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన సమక్షంలో పట్టణానికి చెందిన 9, 21వార్డులతో పాటు ఆత్మకూర్(ఎస్) మండలంలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామం, చివ్వెంల మండలంలోని ఐలాపురం గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ యువకులు, నాయకులు, మహిళలు, నూతన ఓటర్లు సుమారు 540మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ సమైక్య పాలనలో అన్ని విధాలుగా ఆగమైన సూర్యాపేటను సీఎం కేసీఆర్ సారథ్యంలో జిల్లా కేంద్రంగా మార్చుకుని అన్ని రంగాలను అభివృద్ధి చేశామన్నారు. 2014 నుంచి నిరంతర విద్యుత్, పుష్కలంగా తాగు, సాగు నీరు, రైతు బంధు, బీమా, దళిత బంధు అమలుతో ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారన్నారు. 60ఏండ్లకు పైగా పాలించి అన్ని విధాలుగా ఆగం చేసిన ఆయా పార్టీలు అతి తక్కువ సమయంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి తట్టుకోలేకనే విషం కక్కుతున్నాయని విమర్శించారు. అభివృద్ధి నిరోధకులైన కాంగ్రెస్, బీజేపీ, చోటామోటా పార్టీలు కొత్తగా ఇప్పుడేదో చేస్తామంటే ప్రజలంతా నమ్మడం కాదు నవ్వుకుంటున్నారని తెలిపారు. విపక్షాలకు తగిన బుద్ధి చెప్పాలనే సంకల్పంతోనే అన్ని రంగాల ప్రజలు ఆయా పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. అభివృద్ధి నిరోధకుల పార్టీల్లో ఇక కొనసాగలేమని స్వచ్ఛందంగా బయటకు వస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందని అంతా నమ్ముతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో ఎరగాని ఉపేందర్‌గౌడ్, లింగయ్యగౌడ్, ఎల్లయ్య, లెనిన్, సందీప్, వరికుప్పల వెంకటేశ్, శ్రీకాంత్, వేణు, లింగరాజు, తిరుపయ్య ఉన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారయణగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, పట్టణ, మండల అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, తూడి నర్సింహారావు, జూలకంటి జీవన్‌రెడ్డి, నాయకులు మర్ల చంద్రారెడ్డి, గుర్రం సత్యనారాయణ, బూర బాలసైదులు, రామగిరి నగేశ్, అబ్దుల్ రహీమ్ (పిల్లు), గొట్టేటి సైదులు, శేఖర్, రవి, వెంకటరమణ, లింగయ్య పాల్గొన్నారు.

### మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నల్లగొండ బీజేపీ నేతలు

నల్లగొండ : ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని 21, 42వ వార్డులకు చెందిన బీజేపీ కార్యకర్తలు సూర్యాపేటలో మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. పొగాకు నాగరాజు, బొల్లం నరేశ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరగా వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, రావుల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# నల్లగొండ అభివృద్ధికి బీఆర్ఎస్‌ను గెలిపించాలి



గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- 3,44వ వార్డుల నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

నల్లగొండ : నల్లగొండ మరింత అభివృద్ధికి మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి ప్రజలను కోరారు. చాడ కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని 3,44వ వార్డుల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కంచర్ల, చాడ వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు మరోసారి సీఎం కేసీఆర్‌కే పట్టం కట్టనున్న నేపథ్యంలో నల్లగొండలో మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థికి అవకాశం ఇవ్వాలని కోరారు. కొందరు డబ్బు కట్టలకు అమ్ముడుబోయి ఆత్మాభిమానాన్ని కోమటిరెడ్డి వద్ద తాకట్టు పెట్టారని అలాంటి వాళ్లకు ఈ ఎన్నికలో తగిన బుద్ధి చెప్పాలన్నారు. పార్టీలో చేరిన వారిలో కొంగర రఘు, పాత పల్లె నుంచి లచ్చయ్య, మల్లికార్జున్, లోహిత్, గోపి, శ్రీనివాస్, నాగరాజు, లింగయ్య, నర్సింగ్ బాలస్వామి, గుండు లింగయ్య, పోకల యాదయ్య, బలిశెట్టి శంకర్, సుధాకర్ ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, పేర్ల జానయ్య, వట్టిపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, జనార్దన్‌రావు, రహీంఖాన్, పేర్ల అశోక్, జనార్దన్ పాల్గొన్నారు. అదేవిధంగా నల్లగొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సమక్షంలో 24వ వార్డుకు చెందిన బీజేపీ నాయకుడు కత్తుల యశ్వంత్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో పలువురు చేరారు. పార్టీలో చేరిన వారిలో చంటి, సిద్దు, సాయి, బబ్లూ, గణేశ్, మహేశ్, నితిన్, మనీశ్ సాయి ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలు నచ్చి బీఆర్ఎస్‌లో చేరికలు



గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

- ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

తిరుమలగిరి(సాగర్), నవంబర్ 1 : రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ఆయా పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన సమక్షంలో మండలంలోని జమ్మనకోట గ్రామానికి చెందిన 20కుటుంబాల వారు కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదన్నారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. పార్టీలో చేరిన వారిలో రమావత్ రాముడు, వడిత్య హరియా, జటావత్ సక్రు, రమావత్ చిరంజీవి, రమావత్ చిట్టిబాబు, జానకిరాం, మహేశ్, రమేశ్, లాలు, తులసీరాం, అంజినాయక్, పాండు, సుమన్, దత్తు, రమేశ్, యువరాజ్, రాము, అశోక్‌కుమార్‌తో పాటు మరికొందరు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిడిగం నాగయ్య, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు పోలెపల్లి సత్యం, ఉప సర్పంచ్ బొల్లిగొర్ల కాశయ్య, నాగరాజు, సపావత్ హేమానాయక్ పాల్గొన్నారు.

# గుట్టలో వైభవంగా వెండి మొక్కు జోడు సేవోత్సవం



లక్ష్మీనరసింహుల తిరు కల్యాణోత్సవం జరిపిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, నవంబర్ 1 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దివ్యక్షేత్రంలో వెండి మొక్కు జోడు సేవను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను దివ్య మనోహరంగా అలంకరించి స్వామిని గరుడ, అమ్మవారిని తిరుచ్చి వాహనం అధిష్టించి పశ్చిమ సప్తతల రాజగోపురం గుండా మాఢవీధుల్లో ఊరేగించారు. ఉత్తర గోపురం గుండా ఆలయంలోకి ప్రవేశింపజేశారు. తెల్లవారు జామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామిని మేల్కొల్పి తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి వారికి నిజాభిషేకం, తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయ స్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. స్వామి, అమ్మవార్ల నిత్య తిరు కల్యాణోత్సవం ఘనంగా జరిపించారు. ప్రధానాలయ వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శ ఆళ్వారులను కొలుస్తూ హోమం చేశారు. స్వామి, అమ్మవార్లను దివ్య మనోహరంగా ముస్తాబు చేసి గజవాహనంపై వేంచేపు చేసి వెలుపలి ప్రాకార మండపంలో ఊరేగించారు. అనంతరం లక్ష్మీసమేతుడైన కల్యాణమూర్తులను ముస్తాబు చేసి భక్తులకు అభిముఖంగా అధిష్టించి నిత్య కల్యాణతంతును జరిపించారు. సాయంత్రం వేళలో దర్బార్ సేవ ఘనంగా నిర్వహించారు. స్వామికి తిరువారాధన చేపట్టి, తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయ స్వామికి సహస్రనామార్చన చేశారు. రాత్రి ప్రధానాలయ ముఖ మండపంలో ప్రతిష్ఠామూర్తులకు తిరువారాధన, సహస్రనామార్చనలు చేశారు. అనుబంధ శివాలయంలో సంకష్టహరచతుర్థి సందర్భంగా పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. అన్ని విభాగాలు కలుపుకొని స్వామి వారి ఖజానాకు రూ.11,02,409 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ ఎన్.గీత, అనువంశిక ధర్మకర్త బి.నర్సింహామూర్తి తెలిపారు.



వివిధ పార్టీల యువకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

# అభివృద్ధిని గుర్తించి ఆదరించాలి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- గుండ్రాంపల్లి యువకులు బీఆర్ఎస్‌లో చేరిక

చిట్యాల, నవంబర్ 1 : మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల యువకులు 50మంది ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడు నేతి విద్యాసాగర్ తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలు చూస్తే ఎన్నికల్లో గెలవక ముందే వారి తీరు ఇలా ఉంటే గెలిస్తే ఎంత దౌర్జన్యానికి దిగుతారో అర్థం చేసుకోవాలన్నారు. గతం, ప్రస్తుతం అభివృద్ధిలో తేడాను గమనించాలని ప్రజలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అభివృద్ధి కుంటుపడటంతో పాటు సంక్షేమ పథకాలు ఆగిపోతాయని తెలిపారు.

# ఆలేరుకు గోదావరి జలాలు బీఆర్ఎస్ ఘనతే

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి
- మోటకొండూర్, ఆత్మకూర్(ఎం) మండలాల నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

యాదగిరిగుట్ట, నవంబర్ 1 : ఆలేరు అభివృద్ధిలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని, తాము పదేండ్లలో నియోజకవర్గానికి గోదావరి జలాలు తెచ్చామని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చామల ఉదయ్‌చందర్‌రెడ్డి నాయకత్వంలో మోటకొండూర్ మండలంలోని గిరబోయిన గూడెం గ్రామానికి చెందిన 50మంది, దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన 50మంది, మోటకొండూర్ మండల కేంద్రానికి చెందిన 50మంది, కాటేపల్లి గ్రామానికి చెందిన 50మంది, ఆత్మకూరు(ఎం) మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు బుధవారం ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో పల్లెలన్నీ ఎంతో సుందరంగా మారాయని, ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగు జలాలు, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో పాటు ప్రతి గ్రామాలను కలుపుతూ బీటీ రోడ్ల నిర్మాణాలు జరిగాయన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఒక్కసారి అభివృద్ధిని చూసి ఆలోచన చేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకొస్తేనే అభివృద్ధి పనులు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మోటకొండూర్ మండలాధ్యక్షుడు బొట్ల యాదగిరి, జడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, ఆత్మకూరు(ఎం) మాజీ వైస్ ఎంపీపీ కాలే మల్లేశ్, పల్లెపహాడ్ బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గజ్జెల్లి శంకర్ పాల్గొన్నారు.